# <u>పత్రికా ప్రకటన</u>

**తేది.17.06.2018.**

**<u>సీసీ కెమెరాలు లేని అపార్ట్ మెంట్‌లను లక్ష్యంగా చేసుకుని పగటి సమయంలో తాళాలు వేసి ఉన్న ఇళ్ళలో హైటెక్ దొంగతనాలు చేసే అంతర్ రాష్ట్ర నేరస్థులు ఇద్దరు 16 కేసులలో అరెస్ట్</u>**

***నిందితుల వద్ద నుండి సుమారు 90 లక్షల విలువైన బంగారపు వస్తువులు స్వాధీనం***

నగర పోలీస్ కమీషనర్ శ్రీ డి.గౌతం సవాంగ్ ఐపిఎస్ గారి ఆదేశాలపై విజయవాడ నగరంలో వివిధ నేరాల నియంత్రణ మరియు నేరస్థుల కదలికలపై పటిష్టమైన నిఘా ఏర్పాటు చేసిన సిసిఎస్ పోలీసులు దొంగతనాలు నియంత్రణ నిమిత్తం పోలీసు గస్తీని ముమ్మరం చేయడంతో పాటు అంతర్ జిల్లా, అంతర్ రాష్ట్ర నేరస్థులు పాత నేరస్తులు, జైలు నుండి విడుదలైన నేరస్తులు, అనుమానాస్పద వ్యక్తుల కదలికలు మరియు ఇళ్ళ దొంగతనాలకు పాల్పడే నేరస్తులపై నిఘా ఏర్పాటు చేయడం జరిగింది.

ఈ నేపథ్యంలో అపార్ట్‌మెంట్‌లను టార్గెట్ చేసి, చాఖచక్యంగా తాళాలు పగులగొట్టడం ద్వారా పగటిపూట చోరీలకు పాల్పడి తప్పించుకు తిరుగుతున్న అంతరాష్ట్ర దొంగల ముఠా సూత్రధారి సత్పాల్‌సింగ్ గ్యాంగ్‌లోని సభ్యులు ప్రీత్‌పాల్ టాక్రాన్ మరియు రాజీవ్ సోనిలను గత కొద్ది రోజులుగా సీసీఎస్ పోలీసులు పటిష్టమైన నిఘా ఏర్పాటు చేయడం ద్వారా వారి కథలికలను పసిగట్టి వారిని అరెస్ట్ చేయడం జరిగింది. వారు ఇచ్చిన స్టేట్‌మెంట్ ప్రకారం **<u>సుమారు 90 లక్షల విలువైన 3 కేజీల బంగారపు వస్తువులు</u>** స్వాధీనం చేసుకోవడం జరిగింది.

***<u>అరెస్ట్ చేసిన నిందితుల వివరాలు :</u>***

**1) హర్యానా రాష్ట్రం గుర్గావ్ ప్రాంతానికి చెందిన ప్రీత్‌పాల్ టాక్రాన్ (33)**

**2) రాజస్థాన్ రాష్ట్రం పిలానీ ప్రాంతానికి చెందిన రాజీవ్‌సోని (35)**

ఇద్దరు నిందితులు ప్రీత్‌పాల్ టాక్రాన్ మరియు రాజీవ్ సోనిలు హర్యానా మరియు రాజస్థాన్ రాష్ట్రానికి చెందిన వారు కాగా వీరు దేశంలో పేరుమోసిన కరడుగట్టిన పాత నేరస్థుడు సత్పాల్ సింగ్ ముఠాలోని సభ్యులు. ప్రీత్‌పాల్ టాక్రాన్‌పై సుమారు 10కి పైగా కేసులు నమోదు కాగా ఇతనిపై హర్యానా రాష్ట్రంలో రౌడీ షీటు కలదు. రాజీవ్‌సోనీ కూడా సత్పాల్ సింగ్ ముఠాలో సభ్యునిగా ఉండి నేరాలకు పాల్పడుతూ నేర సొత్తును అమ్ముటకు వారికి సహాకరిస్తాడు. గతంలో ఇతనిని రాజస్థాన్‌లో అరెస్ట్ చేయడం జరిగింది. సత్పాల్ సింగ్‌పై దొంగతనాలు, హత్యలు మరియు హత్యాయత్నాలకు సంబంధించి దేశంలో వివిధ రాష్ట్రాల్లో సుమారు 30కి పైగా కేసులు నమోదు కాగా ఇతనిపై హర్యానాలో డోషియర్ క్రిమిల్ షీట్ కూడా నమోదైంది. వీరు దొంగిలించిన సంపాదనతో విలాసవంతమైన జీవితం గడుపుతారు.

ముఠాలో ప్రధాన సూత్రధారి సత్పాల్ సింగ్ మరియు ముఠాలోని సభ్యులు సీసీ కెమేరాలు లేని తాళాలు వేసి ఉన్న అపార్ట్‌మెంట్‌లను దొంగతనాలు చేసేందుకు లక్ష్యంగా ఎంచుకుంటారు. ముందుగా నేరం చేసే ప్రాంతం గురించి గ్యాంగ్‌లో ఉన్న సభ్యులకు పథకరచన గురించి వివరించి వారిని కారులో నేరం చేసే ప్రదేశానికి పంపించి తాను విమానంలో చేరుకుంటాడు. అనంతరం అందరూ కారులో నేరం చేసే అపార్ట్‌మెంట్‌కు చేరుకుని కారులో ఒకరు కాపలా ఉండగా ఇద్దరు తాళాలు వేసి ఉన్న ఫ్లాట్‌కు వెళ్ళి తనతో తీసుకు వెళ్ళిన వ్యక్తిని బయట కాపలాగా ఉంచి ప్రత్యేకంగా తయారు చేయించుకున్న ఇనుపరాడ్ సహాయంతో అపార్ట్‌మెంట్ తాళాలు పగులుగొట్టి నేరం చేస్తారు. నేరం చేసి అనంతరం యదావిధిగా సహచరులు కారులో మరియు ప్రధాన సూత్రదారి సత్పాల్ సింగ్ విమానంలో ప్రయాణించి డిల్లీకి సమీపంలో ఉన్న ఒక ప్రాంతంలో అందరూ కలుసుకుంటారు. అక్కడ చోరీ చేసిన సొత్తులో కొంత భాగం దొంగతనంలో పాలుపంచుకున్న వారికి ఇచ్చి తాను ఎక్కడికి వెళ్ళేది చెప్పకుండా అక్కడి నుండి జారుకుని తిరిగి నేరం చేయడానికి కొత్త నేరస్తులతో కలసి అదే తరహాలో నేరాలకు పాల్పడటంలో సత్పాల్‌సింగ్ సిద్దహస్తుడు.

**(మిగతాది తరువాత పేజీలో...)**

ఈ గ్యాంగ్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని విజయవాడ, గుంటూరు, అనంతపురం, కర్నూలు, నెల్లూరు జిల్లాలలో పలుమార్లు నేరాలకు పాల్పడ్డారు. అలాగే ఈ గ్యాంగ్ గతంలో ఇతర రాష్ట్రాలైన డిల్లీ, హర్యానా, రాజస్థాన్, గుజరాత్ మరియు కర్నాటక రాష్ట్రాలో పలు దొంగతనాలకు పాల్పడటం జరిగింది.

**విజయవాడ నగరంలో చేసిన నేరాలు :**

1) పటమట పోలీస్‌స్టేషన్ పరిధిలో 2018 మార్చి నెలలో డాన్‌బాస్కో స్కూల్ రోడ్డులోని విగ్నేష్ టవర్‌లోని ఒక అపార్ట్‌మెంటలో దొంగతనం.
2) పటమట పోలీస్‌స్టేషన్ పరిధిలో 2018 ఫిబ్రవరి నెలలో విజయలక్ష్మీ కాలనీలో, తారుస్ స్కేర్ అపార్ట్‌మెంట్‌లో దొంగతనం.
3) పటమట పోలీస్‌స్టేషన్ పరిధిలో 2018 ఫిబ్రవరి నెలలో ఓల్డ్ పోస్టాఫిస్ రోడ్డులోని ఒక అపార్ట్‌మెంట్‌లో దొంగతనం.
4) పటమట పోలీస్‌స్టేషన్ పరిధిలో 2017 అక్టోబర్ నెలలో పోస్టల్ కాలనీలోని ఒక ఇంటిలో దొంగతనం.
5) కృష్ణలంక పోలీస్‌స్టేషన్ పరిధిలో 2018 ఏప్రిల్ నెలలో, బృందావన కాలనీలోని, రవికిరణ్ అపార్ట్ మెంట్‌లో దొంగతనం.
6) మాచవరం పోలీస్‌స్టేషన్ పరిధిలో 2018 ఏప్రిల్ నెలలో శిఖామణీ సెంటర్‌నందు గల సాయి సౌభాగ్య అపార్ట్ మెంట్‌లో దొంగతనం.
7) భవానీపురం పోలీస్‌స్టేషన్ పరిధిలో 2018 ఏప్రిల్ నెలలో గొల్లపూడిలోని మురళీకృష్ణా అపార్ట్ మెంట్‌లో దొంగతనం.
8) ఇబ్రహీంపట్నం పోలీస్‌స్టేషన్ పరిధిలో 2018 ఏప్రిల్ నెలలో వెస్ట్ ఇబ్రహీంపట్నంలోని ఇంపీరియల్-జెడ్, అపార్ట్ మెంట్‌లో దొంగతనం.

**ఇతర జిల్లాలో చేసిన నేరాలు :**

1) కర్నూల్ జిల్లాలో, టూటౌన్ పోలీస్‌స్టేషన్ పరిధిలో 2018 ఫిబ్రవరి నెలలో శ్రీ బాలాజీ అపార్ట్ మెంట్‌లో దొంగతనం.
2) కర్నూల్ జిల్లాలో, టూటౌన్ పోలీస్‌స్టేషన్ పరిధిలో 2018 ఫిబ్రవరి నెలలో తుంగభద్రా హోమ్స్ అపార్ట్‌మెంట్‌లో ప్లాట్ నెం.501లో దొంగతనం.
3) కర్నూల్ జిల్లాలో, టూటౌన్ పోలీస్‌స్టేషన్ పరిధిలో 2018 ఫిబ్రవరి నెలలో తుంగభద్రా హోమ్స్ అపార్ట్‌మెంట్‌లో ప్లాట్ నెం.503లో దొంగతనం.
4) గుంటూరు జిల్లా, అరండల్‌పేట పోలీస్‌స్టేషన్ పరిధిలో 2018 మార్చి నెలలో కాకుమన్నువారి తోటలోని ఒక ఇంటిలో దొంగతనం.
5) గుంటూరు జిల్లా, తాడేపల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో 2018 మార్చి నెలలో శ్రీ సాయి విల్లా అపార్ట్‌మెంట్‌లో దొంగతనం.
6) అనంతపురం జిల్లా, అనంతపురం 4వ పట్టణ పోలీస్‌స్టేషన్ పరిధిలో 2018 ఫిబ్రవరి నెలలో హ్యాపీ హోమ్ అపార్ట్‌మెంట్ నందు దొంగతనం.
7) అనంతపురం జిల్లా, అనంతపురం 4వ పట్టణ పోలీస్‌స్టేషన్ పరిధిలో 2017 డిసెంబర్ నెలలో భాగ్యలక్ష్మీ అపార్ట్‌మెంట్స్ నందు దొంగతనం.
8) నెల్లూరు జిల్లా, నెల్లూరు 6వ పట్టణ పోలీస్‌స్టేషన్ పరిధిలో 2018 మార్చి నెలలో పావనీ యలైట్ అపార్ట్‌మెంట్‌లో దొంగతనం చేయడం జరిగింది.

వీరు విజయవాడ నగరంలో 8 నేరాలను, కర్నూలులో-3, అనంతపురంలో-2, గుంటూరులో-2, నెల్లూరులో-1 మొత్తం-16 నేరాలకు పాల్పడటం జరిగింది.

**(మిగతాది తరువాత పేజీలో...)**

**కేసును చేధించిన విధానం :**

ఈ తరహా ఇళ్ళ దొంగతనాలపై దృష్టి సారించిన విజయవాడ నగర పోలీస్ కమీషనర్ శ్రీ గౌతం సవాంగ్ ఐపిఎస్ గారి ఆదేశాల మేరకు జాయింట్ పోలీస్ కమీషనర్ శ్రీ టి.కాంతి రాణా ఐపిఎస్ వారి పర్యవేక్షణలో సీసీఎస్ అధికారులు మరియు సిబ్బందితో 20 ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేయడం జరిగింది. సాంప్రదాయ పద్దతుల ప్రకారం దర్యాప్తు చేయడంతో పాటు ముఖ్యంగా నూతన ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకుని సీసీ కెమెరా ఫుటేజీలను సేకరించడం ద్వారా నిందితులు ప్రయాణించిన మార్గం, వాహనం, బస చేసిన ప్రదేశాలను గుర్తించడం జరిగింది. అనంతరం ప్రత్యేక బృందాలను డిల్లీ, హర్యానా, రాజస్థాన్ మరియు జమ్ము కాశ్మీర్ రాష్ట్రాలలో ఈ తరహా నేరాలకు పాల్పడే నిందితుల సమాచారం సేకరించి, నగరంలో దొంగతనాలకు పాల్పడినది ప్రధాన సూత్రదారి సత్పాల్ సింగ్ మరియు అతని అనుచరులేనని గుర్తించి కేసుని ఛేదించడం జరిగింది.

ఈ కేసులో ప్రీత్‌పాల్ టాక్రాన్ మరియు రాజీవ్ సోనిలను అరెస్ట్ చేయడమైనది. పరారీలో ఉన్న ముఠా నాయకుడు ప్రధాన సూత్రదారి సత్పాల్‌సింగ్, సభ్యులైన పర్మిందర్, జితేందర్, సాదు మరియు మరికొంత మందిని పట్టుకునేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి.

**స్వాధీనం చేసుకున్న సొత్తు మొత్తం 3 కేజీల బంగారపు వస్తువులు విలువ సుమారు 90 లక్షలు.**

**ప్రజలకు గమనిక :**

ఈ మధ్య కాలంలో వివిధ దొంగతనం కేసుల్లో నేరస్థులను గుర్తించి పట్టుకోవడంలో సీసీ కెమేరాలు ప్రముఖ పాత్ర పోషించాయి. ఏదైనా సంఘటన/నేరం జరిగినప్పుడు సాంకేతికంగా ఆధారాలను గుర్తించడం లేదా సేకరణ మరియు విశ్లేషణ ద్వారా తప్పు చేసిన వారిని పట్టుకునేందుకు సీసీ కెమెరాలు ప్రముఖ పాత్ర పోషిస్తున్నాయి.

- ⇨ ప్రతి ఒక్క అపార్ట్ మెంట్ నందు తప్పని సరిగా సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలి
- ⇨ ప్రతి అపార్ట్‌మెంట్ నందు విజటర్స్ రిజిస్టర్‌ను తప్పని సరిగా ఏర్పాటు చేసుకొని వాచ్‌మెన్స్ దానిలో వచ్చే పోయే వారి వివరాలను నమోదు చేయాలి.
- ⇨ ప్రజలు ఇంటికి తాళం వేసి ఊరు వెళ్ళు సమయంలో తప్పనిసరిగా ఎల్.హెచ్.ఎమ్.ఎస్(లాక్డ్ హౌస్ మానటరింగ్ సిస్టం)ను ఉపయోగించు కోవలెను. ఇందు కోసం గూగుల్ ప్లేస్టోర్ నందు యాప్ డౌన్ లోడ్ చేసుకుని ముందుగా రిజిస్టర్ చేసుకోవాలి.

## ఇన్వెస్టిగేషన్ హైలేట్స్

ఈ కేసులో విజయవాడ నగర పోలీస్ కమీషనర్ శ్రీ గౌతం సవాంగ్ ఐపిఎస్ గారి ఆదేశాల మేరకు 20 సి.సి.ఎస్ పోలీస్ బృందాలను 10 రాష్ట్రాలకు పంపి, ఈ కేసులో ఎన్నో ఆధారాలను అనగా ఫ్లైట్ డేటా, టోల్ గేట్ డేటా, ఫోన్ డేటా మరియు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించి డేటా అనాలసిస్, వీడియో అనాలసిస్ లాంటి ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో నిందితులను పట్టుకోవడం జరిగింది.

ముద్దాయిలను పట్టుకునే క్రమంలో లాయర్ల వత్తిళ్ళను, ఇతర రాష్ట్రాల లోకల్ నాయుకుల వత్తిళ్ళను, ముద్దాయిల ఇన్ఫార్‌మెంట్ సిస్టాన్ని అధికమించి ప్రత్యేకంగా రాజస్థాన్, హర్యానా పోలీసుల సహకారంతో ఈ కేసును ఛేదించడం జరిగింది. ఈ కేసును ఛేదించడంలో కృషి చేసిన సి.సి.ఎస్ సిబ్బందిని పోలీస్ కమీషనర్ గారు అభినందించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో విజయవాడ జాయింట్ పోలీస్ కమీషనర్ శ్రీ టి.కాంతి రాణా ఐపిఎస్, లా & ఆర్డర్ డిసిపి శ్రీ డా॥గజరావు భూపాల్ ఐపిఎస్, అడ్మిన్ డిసిపి శ్రీ జె.బ్రాహ్మారెడ్డి ఐపిఎస్, క్రైమ్ డిసిపి శ్రీమతి షేక్ షిరీన్ బేగం, క్రైమ్ ఏ.సి.పిలు శ్రీ సుందర రాజు, శ్రీ వర్మ, క్రైమ్ ఇన్‌స్పెక్టర్స్, ఎస్.ఐలు మరియు సి.సి.ఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

---xx---